ప్రజాశక్తి వార్తకు స్పందన

మురుగు శుభ్రం

ప్రజాశక్తి -నగరి: నగరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో వున్న మండపం వద్ద వర్షపు నీరు నిల్వచేరడంతో దోమల బెడద అధికంగా ఉందన్న శీర్షికన ప్రచురించిన వార్తకి నగరి మున్సిపల్ అధికారులు స్పందించారు. శనివారం జేసీబీ సాయంతో నిల్వ వున్న వర్షపు నీటితోపాటు మురుగును తొలగించారు. దోమ నివారణకు మందులకు పిచికారీ చేశారు. దీంతో స్థానికులు మున్సిపల్ అధికారులకు, ప్రజాశక్తికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు

అక్టోబర్ 30 నాటికి పూర్తి చేయాలి

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలపై సమీక్షిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్స్ వంటి ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు అక్టోబర్ 30 నాటికి పూర్తిచేసి సంబంధిత శాఖలకు అందజేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో జెసిపి శ్రీనివాసులు, పంచాయతీ రాజ్‌శాఖ ఎస్ఈ, కె.చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ ఎం.చంద్రశేఖర్ రెడ్డిలతో కలసి జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు సచివాలయాలు, ఆర్‌బికెలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ పనులకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ, ఈఈ, డీఈలు, ఏఈలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలానికి వారానికి నిర్దేశించిన లక్ష్యాలను ఆవారం లోగానే పూర్తి చేయాలని ఎంపిడిఓలను, ఇంజనీర్లు ఆదేశించారు. పూర్తిచేసిన భవనాలను అక్టోబర్ 30 నాటికి సంబందితా శాఖలకు అందజేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్మించిన భవనాల నిర్మాణాలకు సంబంధించి నిధులు పెండింగ్ లేకుండా చూడాలని, 15 రోజులలో బిల్స్ ఆన్ లైన్లో అప్డేట్ చేసి క్లియర్ చేయాలన్నారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ ఎంపిడిఓలు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు వెంటపడి తొందరగా పూర్తి చేసి బిల్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్డేట్ చేయాలని, అప్డేట్ అయినా బిల్స్ కు సంబంధించి 15 రోజులలో కాంట్రాక్టర్లకు పేమెంట్ అందేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్‌శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. 72 సచివాలయాలు, 58 రైతు భరోసా కేంద్రాలు, 72 వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ భవనాలకు సంబంధించి ప్లమింగ్, విద్యుత్, చిన్నచిన్న పనులను ఉన్న వాటిని అక్టోబర్ 10నాటికి పూర్తిచేయాలన్నారు. జిల్లాలో 519 సచివాలయ భవనాల నిర్మాణాలకు గానూ ఇప్పటివరకు 278 భవనాలు పూర్తి చేయడం, 504 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు గానూ 272 భవనాలు పూర్తి చేయడం జరిగిందని, 351 వై.యస్.ఆర్ హెల్త్ క్లినిక్‌ల భవనాలకు గానూ 79 భవనాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి ప్లామింగ్, విద్యుత్ కనెక్షన్లు, ఫినిషింగ్, సెకండ్ స్లాబ్ వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని, కలెక్టర్ నిర్దేశించిన సమయానికి లక్ష్యాలను పూర్తి చేయడం జరుగుతుందని పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ చంద్ర శేఖర్‌రెడ్డి వివరించారు.

మూతపడుతున్న ప్రభుత్వ బడులు

ఉపాధ్యాయులున్నా బడికి రాని విద్యార్థులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ప్రభుత్వబడుల్లో ఉపాధ్యాయులు సరిగా చదువులు చెప్పరని తల్లిదండ్రుల అభిప్రాయం. ప్రభుత్వబడుల్లో చదువులపై ప్రజల్లో నమ్మకం కల్పించలేకపోతున్నారు ఉపాధ్యాయులు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో వెదురుకుప్పం మండలంలో ఈ ఏడాది ఐదు ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. మరోమూడు అదే దారిలో ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇందులో సద్దికూళపల్లె, చిన్న బొమ్మయ్య పల్లెకాలనీ, తోటానపల్లి, గుండుపల్లి, గంటవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేకపోవడం వలనే బడి మూతపడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎంఈఓల చెప్పేది కూడా ఇదే సంత బయలు, తాటిమాకులపల్లె బడుల్లో ముగ్గురేసి విద్యార్థులు ఉన్నారు, ఇక వావిలిచేను ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక టీచరు మాత్రమే బడికి వస్తున్నాడు. దీంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని తిరుమలయ్యపల్లి స్కూల్‌కి డిప్యూటేషన్ పంపినట్లు ఎంఈఓ 2 దామోదరం తెలిపారు. ఇటీవల వరకు ఆ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులున్నా వారూ టీసీ తీసుకెళ్లడంతో పరిస్థితి మొదటికొచ్చిందని స్థానికులు అంటున్నారు.

ఇదిలా ఉండగా అదే గ్రామం నుంచి 13మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలకు వ్యాన్‌లో వెళుతుండటం గమనార్హం. సద్దికూళపల్లి, తోటనపల్లి పాఠశాలలు మాత్రం మూతపడినట్లు జిల్లా విద్యాశాఖకు సమాచారం ఇచ్చినట్లు ఎంఈఓ 2 దామోదరం తెలిపారు. గుండుపల్లి గంటావారి పల్లె, గుండుపల్లి ప్రాథమిక పాఠశాలలో మూతపడడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వావిలిచేనులో ఇద్దరు పిల్లలు టీసీలు తీసుకెళ్లడంతో కాళీ అయిందని అన్నారు. మళ్ళీ తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను చేర్పించేలా చర్యలు తీసుకుంటామని, స్థానిక నాయకులు చెబుతున్నారు వారి ప్రయత్నం ఫలించలేదు.

సర్దికులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులున్న విషయం తెలుసుకొని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో సుధాకర్ రావు (ఫైల్‌ఫోటో)

సంతబైలు గ్రామంలో స్థానిక సర్పంచ్ బోడిరెడ్డి రాజేశ్వరి పెద్దిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ భర్త బట్టే సుబ్రమణ్యంతో కలసి ఎంఈఓలు స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారికి అవగాహన కల్పించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న లోకనాథం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిరోజు కలుస్తున్నట్లు చెబుతున్నారు. వీరి ప్రయత్నం ఎంతవరకు ఫలిస్తుందో వేచి చూడాలని కొందరి అభిప్రాయం.



విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై మాట్లాడుతున్న ఎంఈఓ మహేశ్వరరావు

గ్రామాల్లో అవగాహన కల్పించాం.. మహేశ్వరరావు, దామోదరం ఎంఈఓలు

ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సంఖ్య తగ్గిన పాఠశాలలను గుర్తించి ఆగ్రామానికి వెళ్లి స్థానిక సర్పంచ్ ప్రజాప్రతినిధులతో సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం. పిల్లలను బడిలో చేర్పించాలని కోరాం. గ్రామీణ ప్రాంతాలలో పిల్లలు బడులకు రాకపోతే ప్రభుత్వ నిబంధనల మేరకు నివేదికను పైస్థాయి అధికారులకు అందజేస్తాం.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కెవిపిఎస్ బైక్ జాతా పోస్టర్ ఆవిష్కరణ

బైక్ జాతా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: దేశవ్యాప్తంగా రాజ్యాంగానికి విరుద్ధంగా చట్టాలకు తూట్లు పొడుస్తూ దళితులు ఎదుర్కొంటున్న అన్నిరకాల సమస్యల పరిష్కరించాలని ప్రధాన డిమాండ్‌తో దళితులను ఏకం చేయడంలో భాగంగా ఈనెల 24 నుండి 28వ తేదీ వరకు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ జాతాలను విజయవంతం చేయాలని కెవిపిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. 29 తేదీన విజయవాడలో జరిగే మహాధర్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వర్ పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాలకు నిరసనగా విజయవాడలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంటరానితనం నిర్మూలించాలని, 41 సిఆర్‌టిసి జస్టిస్ పున్నయ్య సిఫార్సులు అమలు చేయాలని, డప్పు కళాకారులకు చర్మకారులకు రూ.5000 పెన్షన్ మంజూరు చేయాలని, కాటి కాపులను గుర్తించి నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పౌర హక్కుల దినం పాటించాలని, దళితులపై దాడి చేసిన వారి ఆస్తుల జప్తు చేసి బాధిత కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సప్లై నిధులు విడుదల చేయాలని, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్‌లో నిధులు విడుదల చేయాలని, భూమిలేని నిరుపేద కుటుంబాలకు మూడు ఎకరాల భూమి పంచాలన్నారు. దళితులను ఆర్థికంగా అభివద్ధి చేసే వివక్ష తగ్గుతుందని తెలిపారు. ఈనెల 29న విజయవాడలో జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా 28వ తేదీని చిత్తూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కాంచీపురం సురేంద్ర, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కన్నన్ , పాకాల సుబ్రహ్మణ్యం గోవిందుస్వామి పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన డెయిరీ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ సహకార విజయ డెయిరీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 11వ రోజుకు చేరుకున్నాయి. అమూల్ ఆవరణంలో దీక్షలను భగ్నం చేయడంతో కార్మికులు అమలు డెయిరీ ఎదుట రిలే నిరాహార దీక్షలను కొనసాగించారు. తమ సమస్యలను పరిష్కరించి పెండింగ్ వేతనాలు చెల్లించేంతవరకు రిలే దీక్షలను కొనసాగిస్తామని విజయ సహకార డెయిరీ కార్మికుల యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చర్చలకు ఆహ్వానించి తమ పెండింగ్ వేతనాలపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

నిరాహార దీక్షను కొనసాగిస్తున్న కార్మికులు

డ్యాం నిర్మాణాన్ని అడ్డుకుంటాం..

- రెండు గ్రామాల్లోనూ రైతుల వ్యతిరేకత - అధికారులను హెచ్చరించిన అన్నదాతలు

గ్రామసభలో అధికారులకు తమ అభ్యంతరాలు తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండలం పరిధిలోని నూతనంగా డ్యాం నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం రూ.90కోట్ల నిధులతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం అందించారు. జిల్లా కలెక్టర్ కత్తెరపల్లి, ముక్కారవాణిపల్లె పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం కత్తెరపల్లి గ్రామసభలల్లో మండల తహశీల్దార్ రవికుమార్, ఇరిగేషన్ ఈఈ మురళీకష్ణ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు అప్పలరాజు, గోవింద నాయుడు, విజయ్, మురగయ్య మాట్లాడుతూ తమకు మూడు కిలోమీటర్ల దూరంలో కష్ణాపురం రిజర్వాయర్‌లో నీరు పుష్కలంగా ఉందని పంటలకు ఎటువంటి సమస్య లేదని సశ్యామలంగా ఉందని వివరించారు. కొత్త డ్యాం నిర్మాణం అవసరం లేదని అలాకాదని బలవంతంగా నిర్మాణ పనులు చేపడితే అడ్డుకుంటామని అధికారులు ఎదుట రైతులు పేర్కొన్నారు. అదేవిధంగా ముక్కరవాణి పల్లె గ్రామసభలో గ్రామస్తులు మునుస్వామి నాయుడు, జ్యోతి ప్రకాష్,చంద్ర బాబు, కుప్పమ్మ, జ్యోతి మాట్లాడుతూ డ్యాం నిర్మాణం వద్దు అంటూ తాము ఇలాగే బతుకుతామంటూ అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి నీటి సమస్య లేదని, కొత్త డ్యాం నిర్మాణం అవసరం లేదని అధికారుల వద్ద అభిప్రాయాలు వెల్లడించారు. కాదని ప్రభుత్వం డ్యాం నిర్మిస్తే రైతులందరూ కలిసి ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. దాసరినాతెం గ్రామంలో 37 కుటుంబాలు ఉన్నాయని డ్యాం నిర్మిస్తే గ్రామం మొత్తం లేకుండా పోతుందని, తాము ఎక్కడికి వెళ్లాలంటూ వాపోయారు. గత 75 సంవత్సరాలుగా జీవిస్తున్న గ్రామాన్ని వదిలి వెళ్లలేమంటూ తెగేసి చెప్పారు. ఇదే విధంగా ఏటీఎం నిర్మాణం వల్ల 310 మంది రైతులు 517 ఎకరాలు నష్టపోతారని 19గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతారని గుర్తు చేశారు. ఇరిగేషన్ ఈఈ మురళికష్ణ రాజు, తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రైతులు అభిప్రాయాలను నగిరి ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్‌కు నివేదకను సమర్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు నవీన, గుణవతి, లోకనాథం నాయుడు, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, ధనశేఖర్‌వర్మ, ఇరిగేషన్ ఏఈలు నాయక్, రవి ప్రకాష్, డిటి నీలావతి, మండల సర్వేయర్ సురేష్, రైతులు పాల్గొన్నారు.

డ్యాం నిర్మిస్తే అడ్డుకుంటాం..

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రభుత్వం కత్తెరపల్లె వద్ద డ్యాం నిర్మాణం చేపట్టితే అడ్డుకుంటామని హెచ్చరించారు. రైతులందరూ డ్యాం నిర్మాణం వద్దని కత్తెరపల్లె, ముక్కారవాని పల్లె పంచాయతీల్లో తమ అభిప్రాయాలను తెలిపి అధికారులకు వినతిపాత్రం అందించారు. ఈ విషయం అధికారులు జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లాలి. రైతులకు అవసరం లేని డ్యాం నిర్మాణం ఆపాలి. రైతుల అవసరాలకు మేరకు మాత్రమే ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టాలి.

అర్హత మేరకు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో అర్హత మేరకు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో అక్రిడిటేషన్ కమిటీ రెండవ సమావేశం నిర్వహించారు. అజెండా మేరకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరుపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీఓ. ఎం.ఎస్.38 నియమ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టులకు డిసెంబర్ 2024 వరకు కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జూన్‌లో నిర్వహించిన మొదటి సమావేశంలో 293 మందికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు చెప్పారు. రెండోవిడత అక్రిడిటేషన్ కార్డులకు ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కషి చేస్తోందన్నారు. రెండవ సమావేశంకు ప్రింట్ మీడియాలో పెద్ద, మధ్యమ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ న్యూస్ ఛానెల్స్, చిన్న దినపత్రికలు, మాసపత్రికలు వెటరన్ జర్నలిస్టుల తరపున 120 దరఖాస్తులు అందినట్లు వివరించారు. నిబంధనలను, కమిటీలో చర్చించిన మేరకు రెండవ విడత అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. కన్వీనర్ బి.పద్మజ, కమిటీ సభ్యులు హౌసింగ్ పీడీ పద్మనాభం, లేబర్ ఆఫీసర్ ఓంకార్ రావ్, డీసీహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్, సురేంద్ర రెడ్డి, శ్రీకాంత్, వెంకటరత్నం పాల్గొన్నారు.

అక్రిడేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

'గృహ నిర్మాణాలు వేగవంతం చేయించాలి'



జగనన్న గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వేగవంతంగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్దేశించు కొన్న లక్ష్యాలను చేరాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌ను ఎంపీడీవోలు గృహనిర్మాణశాఖ అధికారులతో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇండ్ల పురోగతికి సంబంధించి వారపు లక్ష్యాలను నిర్ణయించుకోవడం జరుగుతోందని ఆ లక్ష్యాలను చేరాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. స్టేజి కన్వర్షన్ వేగవంతంగా నిర్వహించి గహనిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణాలకు ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని లబ్ధిదారుల ద్వారా గహనిర్మాణాలు వేగవంతం చేయించాలని కలెక్టర్ అన్నారు. స్టేజీల వారీగా జరుగుతున్న కన్వర్షన్‌తో పాటు పూర్తి అయిన నిర్మాణాల గురించి జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు గృహనిర్మాణ శాఖ అధికారులను ప్రశ్నించారు. లక్ష్యాలను మీరే నిర్ణయించుకున్నప్పుడు వాటిని చేరే బాధ్యత విషయంలో కచ్చితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పద్మనాభం పాల్గొన్నారు.

నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం శనివారం నగరపాలక కార్యాలయంలో జరిగింది. నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, సి.శోభ, బి.పూర్ణచంద్రరావు సమావేశంలో పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో భాగంగా నాగయ్య కళాక్షేత్రంలో పాడైన ఎయిర్ కండిషనర్ల స్థానంలో సెంట్రలైజ్డ్ ఏసీ ఏర్పాటు, ఇతర మరమ్మతులకు 2023-24 బడ్జెట్ సాధారణ నిధులు వ్యయం చేయుటకు, టెండర్లు పిలుచుటకు స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. ఎయిర్ కండిషన్ల ఏర్పాటు కోసం పిలిచిన టెండర్లలో అర్హత గల బిడ్డరుకు ఎల్ఓఏ జారీ చేయడం, సి.డి.ఎం.ఏ వారి ఆదేశాల మేరకు నగరంలోని దర్గా కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు కమిటీ ఆమోద ముద్ర వేసింది. సమావేశంలో ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మేనేజర్ తనూజ, డీఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వృషభ వాహనంపై బొజ్జ గణపయ్య..

ప్రజాశక్తి- ఐరాల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు శనివారం స్వామివారు వృషభ వాహనంపై విహరించి కాణిపాకం పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వషభవాహనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవ ఉభయదారులైన కాణిపాకం, సంతపల్లి, మారేడుపల్లి, ముదిగోళం, చిత్తూరు గ్రామాలకు చెందిన శాలివాహన వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ అర్చక స్వాములు వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ స్వామివారి మూలవిరాట్‌కు వివిధ రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే స్వామివారు అమ్మవార్ల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోత్కంగా పూజలు నిర్వహించారు. అనతరం వషభ వాహనంపై స్వామి అమ్మవార్లను పురవీధులలో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఆలయ ఈవో వెంకటేశు, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, ఎస్‌వి కష్ణారెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరి మాధవరెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీధర్ బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఉభయదారలు పాల్గొన్నారు.

బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాదీ 9 రోజులు పాటు శ్రీవారికి వివిద పల్లకిసేవలు ద్వారా తిరుమల మాఢవీధుల్లో రకరకాల రూపాల్లో వేంకటేశ్వరస్వామిని ఊరేగించడం ఆనవాయితీ. ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలకు మంచి ఆదరణ ఉంది. టిటిడి ఆద్వర్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రత్యేక ఆలంకరణలు, కార్యక్రమాలు, సుందరీకరణలు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, తోరణాలు, లైటింగ్స్, ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ప్రతి ఏడాది లాగే ఈ నెల 18వ తేది నుంచి 26వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను టిటిడి ఘనంగా నిర్వహిస్తోంది. అందులో బాగంగా ఈ నెల 17న అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంబించారు. 18వ తేది సోమవారం ప్రభుత్వం తరుపున సాంప్రదాయబద్దంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బేడీఆంజనేయ స్వామి సన్నిది నుంచి సంప్రదాయ పద్దతిలో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు తిరుమల శ్రీవారు వివిద రకాల వాహనసేవల్లో తిరుమల ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనది, ప్రసిద్దిగాంచినది గరుడసేవ. గరుడసేవను తిలకించేందుకు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారు. గరుడసేవ రోజు తిరుమల మరింత పకడ్బందీగా భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందిని పిలిపించి, వేలాది మందితో భక్తులకు రక్షణ కల్పిస్తారు. ఆర్‌టిసి ఆధ్వర్యంలో ఈ ఏడాది సుమారు 456 బస్సుల ద్వారా భక్తులకు తిరుమల-తిరుపతి మద్య రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేశారు. అనేక రకాల అన్ని విబాగాలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకుంటూ టిటిడి అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. అయినా భక్తుల్లో ఆదరణ అంతంత మాత్రంగానే ఉంది. సాదారణ రోజుల్లో రోజుకు 70వేల నుంచి లక్ష మంది భక్తులకు శ్రీవారిని దర్శించుకుంటారు. అలాంటిది బ్రహ్మోత్సవాల రోజుల్లో కూడా అదేస్థాయిలో భక్తులు వస్తున్నారు. ముఖ్యంగా అత్యంత ఆదరణ కల్గిన గరుడసేవ రోజు తిరుమలకు 5లక్షలకు పైగా జనం హజరవుతారని అధికారులు అందుకు తగ్గట్టుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రకటించారు. కానీ ఈ నెల 22వ తేది జరిగిన తిరుమల శ్రీవారి గరుడసేవకు కేవలం లక్షన్నర మంది భక్తులు మాత్రమే హాజరయ్యారు. టిటిడి నుంచి అనేక సౌకర్యాలు కల్పించినప్పటికి ప్రజల నుంచి ఆదరణ అంతంత మాత్రమే ఉంది. ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు ఒకటి సెప్టెంబరులో ప్రస్తుతం జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు, రెండోవది (అధికమాసం సందర్భంగా) అక్టోబరులో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. కనుక రెండో బ్రహ్మోత్సవానికి భక్తుల తాకిడికి అధికంగా ఉంటుందని టిటిడి అధికారులు ప్రకటించడం గమనార్హం.

ఆకట్టుకుంటున్న కళారూపాలు

రక్తదానం చేసి ప్రాణదాతలుకండి

డిఎంహెచ్ఓ ప్రభావతి దేవి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డిఎంహెచ్ఓ ప్రభావతి దేవి అన్నారు. శనివారం మండలంలోని తగ్గువారిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా సీఐ నాగరాజురావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ పోలీసు శాఖ ఆరోగ్య శాఖ ఉమ్మడిగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి అనారోగ్య పరిస్థితులు రక్తం చాలా తక్కువ ఉన్నవారికి రక్తం ఎంత అవసరమని గ్రామీణ ప్రాంతంలోని యువకులు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం అందివ్వడం చాలా ఆశించదగ్గ విషయమన్నారు. ఈ శిబిరంలో 80 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీబీ అధికారి వెంకటప్రసాద్, ఆర్బిఎస్కె వైద్యాధికారి సుదర్శన్ వైద్యులు లోహిత్, చంగల్ రాయల్, శిరీష, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు రికార్డులు తనిఖీ

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు కోర్టు రికార్డులను పరిశీలించారు. కోర్టులో ప్రతి సంవత్సరం జరిగే తనిఖీలలో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పరిశీలించారు. అలాగే పలమనేరులో కొత్తగా నిర్మిస్తున్న భవనాలను, జడ్జిలు నివాసముంటున్న భవనాలను పరిశీలించారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులను, కోర్టు సిబ్బందిని అభినందించారు. అడ్వకేట్ల బందం పలమనేరుకు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కావాలని ప్రధాన న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. ఇందుకు ప్రధాన న్యాయమూర్తి కూడా సహకరిస్తానని తెలిపారు. ప్రధాన న్యాయమూర్తిని సీనియర్ సివిల్ జడ్జ్ పి.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి పి.రవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.లక్ష్మీపతి, సీనియర్ న్యాయవాదులు, పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పలమనేరు మున్సిపల్ కమిషనర్, గంగవరం తహసిల్దార్లు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో సత్కరించారు.

బాలల్లో సృజనాత్మకతను పెంచేందుకే

సైన్సుపై శిక్షణ

ప్రజాశక్తి - కార్వేటినగరం: బాలల్లో సృజనాత్మకతను పెంచేందుకే సైన్సుపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సైన్సు అధికారి ఆర్వి.రమణ అన్నారు. శనివారం ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాలలో సైన్సుపై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బాలల్లో సజనాత్మకతను, విజ్ఞాన శాస్త్రంపై ఆశక్తిని పెంపొందించడానికి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం కార్వేటినగరం, వెదురుకుప్పం, పాలసముద్రం, నగరి, నింద్ర, విజయపురం, మండలాల నుంచి హాజరైన గౌడ్ టీచర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్, ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ భువనేశ్వరీ, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ మేనేజర్ అనిత రిసోర్సుపర్సన్ పురుషోత్తం, జిల్లా మురళీ, నందకుమార్, వేణుగోపాల్, లలిత, శుభాషిణీ హరిబాబు పాల్గొన్నారు.

జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి- పుంగనూరు: సిపిఎస్, జిపిఎస్ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టియు జిల్లా నాయకులు హరి కిషోర్రెడ్డి, కడియాల మురళి డిమాండ్ చేశారు. స్థానిక భవిత బిల్డింగ్ ఆవరణంలో ఎస్టియు ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం వద్దే వద్దని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని కోరారు. సిపిఎస్, జిపిఎస్ విధానం వల్ల వేలాది ఉపాధ్యాయుల కుటుంబాలు రిటైర్మెంట్ తర్వాత రోడ్డున పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జిపిఎస్ విధానంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి పుంగనూరు డివిజన్ పరిధిలోని అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అయూబ్ ఖాన్, శంకర్, లింగమూర్తి, శ్రీధర్, బుడ్డన్న, ఆనంద్ యాదవ్, వెంకటప్ప, నరేంద్ర పాల్గొన్నారు

విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- సోమల: మండలంలోని కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 320 మంది విద్యార్థులకు కందూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. సదుం మండలం ఆరోగ్య కేంద్ర కంటివైద్య నిపుణులు నరసింహులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలకు సంబంధించి అవసరమైన వారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయలక్ష్మి, నీలిమ, ఎంపీహెచ్ఈఓ కుమార వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇదీ జాతీయ రహదారి పరిస్థితి...

- పేరుకు మాత్రమే అభివృద్ధి
- ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం
- ప్రజల ఆవేదన పట్టని ప్రజాప్రతినిధులు
- అలసత్వంలో అధికారులు

గుంతలమయంగా ఉన్న జాతీయ రహదారి

ప్రజాశక్తి- కుప్పం

మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఒకటైన మల్లానూరు గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ప్రకటించాలన్న వాదన గ్రామస్తులలో బలంగా ఉంది. ఇంతటి ప్రాముఖ్యత గల గ్రామంలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంపై గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా ఆంధ్ర- తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ అంత రాష్ట్రాల జాతీయ రహదారిగా ఉన్న ఈమార్గంలో ప్రతినిత్యం వందలాది వాహనాలు వస్తూ పోతూనే ఉంటాయి. అంతేకాక ఈ మార్గం గుండా అనేక గ్రామాలకు రాకపోకలు నిర్వహించడానికి రహదారులు ఉండడంతో ప్రతినిత్యం వేలసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతినిత్యం రద్దీగా ఉన్న గ్రామ కేంద్రంలో సైతం రోడ్లు గజానికి ఒక గుంత అన్న రీతిలో రహదారి మొత్తం గుంతలమయంగా మారింది. ఈ గుంతలలో మురుగునీరు చేరి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారిపై గల గుంతలు వర్షపునీటితో నిండిపోయి ప్రమాదాలు జరిగిన సందర్భాలు లేకపోలేదని స్థానికులు చెబుతునానరు. ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్న భారీ, మధ్యతరహా వాహన యజమానులు రోడ్ల గుంతలమయంగా మారడంతో తమ వాహనాలు త్వరగా మరమ్మతులకు గురైతున్నాయని, వాటిని మరమ్మతులకు వేలల్లో వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ ఆవేదన చెందుతున్నారు. గుంతల్లో వాహనలు నడుపుతూ వాటి రిపేర్లకే వచ్చే సంపాదనంతా పోతుంటే ఇక కుటంబాలను ఎలా పోషించుకోవాలని పలువురు డ్రైవర్లు వాపోతున్నారు.

ఈసమస్యలపై స్పందించిన పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ కొద్ది నెలలకు ముందు గ్రామాభివద్ధి అంటూ స్థానిక ప్రజాప్రతినిధులు హడావిడి చేశారని, కానీ అభివద్ధి జరిగింది మాత్రం అంతంత మాత్రమేనని ఆరోపిస్తున్నారు. ప్రజలకు అత్యంత అవసరమైన రవాణా మార్గాలే గ్రామపరిధిలో సక్రమంగా లేవని, దీంతో వాహనదారులతో పాటు గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు కుప్పం నియోజకవర్గం అభివద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప స్థానికంగా జరిగిన అభివద్ధి శూన్యమని అంటున్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు కానీ, సంబంధిత ప్రభుత్వ అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామపరిధిలో రహదారులను మరమ్మతులు చేసి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరుతున్నారు.

వార్డు సచివాలయాల్లో 'నోటరీ సేవలు'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజల సౌకర్యార్థం వార్డు సచివాలయాల్లో నోటరీ సేవలు ప్రారంభించనున్నట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. శనివారం సాయంత్రం కమిషనర్ గాయత్రి నగర్ (19వ) వార్డు సచివాలయంలో నోటరీ సర్వీసులకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, వార్డు కార్యదర్శులతో సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల్లో పౌరసేవల కోసం వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలతో పాటు నోటరీ ద్వారా అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకోసం శ్రమకోర్చి మరోచోటకు వెళ్లాల్సి ఉంటుందని, ఇకపై ఇలాంటి శ్రమకు అవకాశం లేకుండా ప్రభుత్వం సచివాలయాల్లోనే నోటరీ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో ఏడు నోడల్ సచివాలయాలు కట్టమంచి, ఎస్ఎన్ పురం, మసీదు మిట్ట, గాయత్రి నగర్, లాలూ గార్డెన్-01, రాంనగర్ కాలనీ, రంగాచారి వీధి, అరగొండ రోడ్డు సచివాలయాల్లో ఈసేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఈసేవల కోసం నోటరీలను ప్రభుత్వం నోడల్ సచివాలయాలకు కేటాయించనున్నట్లు వివరించారు. సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల అమలు తీరుపై వార్డు కార్యదర్శులతో సమీక్షించారు. రికార్డులను, సంక్షేమ క్యాలెండర్, నోటీస్ బోర్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏవీ చేతన్, సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

నోటరీ సేవలను పరిశీలిస్తున్న నగర కమీషనర్

వార్డులో ఆకస్మిక తనిఖీ

నగర కమిషనర్ అరుణ గాయత్రి నగర్ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానికంగా వీధుల్లో తిరుగుతూ పారిశుధ్య పనులను, మురికి నీటి కాలువల్లో పూడికతీత పనులను తనిఖీ చేశారు. కాలువలు శుభ్రంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పూడిక, వ్యర్థాలను తొలగించి నీరు నిలవకుండా చూడాలన్నారు. వీధుల్లో ఎక్కడ వ్యర్థాలు కనిపించరాదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏవీ చైతన్య, సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

కాగడాలతో టిడిపి నిరసన ర్యాలీ

వికోటలో..

ప్రజాశక్తి- వికోట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం మండల కేంద్రమైన వికోటలోని స్థానిక ఎన్టీఆర్ కూడలిలో మండల పార్టీ అధ్యక్షుడు ఏఎం రంగనాథ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నేతలు కార్యకర్తలు కాగడాలతో జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార వైసిపి ప్రభుత్వం కక్షా రాజకీయాలను మానుకోవాలని హితవుపలికారు. దేశంలోనే సీనియర్ రాజకీయ నాయకుడైన చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు పాల్పడడం దారుణమన్నారు. వేధింపు రాజకీయాలకు ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. చౌడప్ప, రాంబాబు నాయుడు, ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, సతీష్ నాయుడు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో..

గోవింద నామాలతో టిడిపి నేతలు వినూత్న నిరసన

గంగాధర నెల్లూరు: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 11వ రోజు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన తెలిపారు. శనివారం ఈ సందర్భంగా పసుపు బట్టలు ధరించి తిరుణామాలు వేసుకుని నిరసన తెలిపారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు పులివర్తి నాని, నియోజకవర్గ పరిశీలకులు మబ్బు దేవనారాయణరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఉమ్మడిగా పోరాడుతామని టిడిపి, జనసేన అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, కోడి చంద్రయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం కార్యాలయంలో చంద్రబాబు అరెస్టుపై రిలే నిరాహార దీక్ష కార్యక్రమం టిడిపి ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ ప్రకాష్ నాయుడు, నాయకులు కమల్ నాథ్రెడ్డి, ఆవుల శాంతమూర్తి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

బంగారుపాళ్యంలో..

బైరెడ్డిపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన త్వరగా విడుదల కావాలని కోరుతూ మండలం టీడీపీ నాయకులు టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ అధ్యక్షులు బిఎం. కిషోర్ గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరి: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండును ఖండిస్తూ శనివారం నగరి నియోజకవర్గ కేంద్రంలో నగరి మున్సిపాలిటీ ఆర్డిఒ ఆఫీసు ఎదురుగా రిలే నిరాహార దీక్ష శిబిరానికి టీడీపీ ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర ఆర్గనైజర్ ఎం.ఖాదర్ భాయ్ చేరుకుని సంఘీభావం తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్బాబు, బీసీ సెల్ ప్రెసిడెంట్ షణ్ముగరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.

అవయవ దానంపై విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.ప్రభావతి దేవి ఆదేశాలతో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో "అవయవ దానంపై అవగాహన, రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆర్వీఎస్, కాలేజ్, సీతంస్ కాలేజ్లో శనివారం నిర్వరహించారు. డిపిహెచ్ఎన్ఓ రేణుక ప్రభ మాట్లాడుతూ శరీరంలో ముఖ్యంగా ఐదు అవయవాలు గుండె, లివర్, ప్యాంక్రియాస్, కిడ్నీ, కన్ను అవయవాల దానంతో ప్రాణబిక్ష పెట్టినవారవుతామని తెలిపారు. 18 సంవత్సరాల పైబడిన ఏ వ్యక్తి అయినా ఆరోగ్యంగా ఉన్న లేకున్నా వివిధ వ్యాధులతో బాధపడుతున్న కూడా అవయవ దానం చేయొచ్చు అని తెలిపారు. ఎలా రిజిస్టర్ చేసుకోవాలో వివరించారు కార్యక్రమంలో డెమో జయరాముడు, హెచ్ఈ రాజేంద్రప్రసాద్, నారాయణ సూపర్వైజర్, రాజకుమార్ డీఈఓ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న

నలుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిని బైండోవర్ చేసినట్టు ఇన్ఛార్జి తహశీల్దార్ అనిల్కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని నలుగురు వ్యక్తులను బైండోవర్ చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మోహన్ బాబు తెలపారు. వీరిలో బంగారుపాళ్యంకు చెందిన కుమారుడు కష్ణం నాయుడు, పాలమాకులపల్లికి చెందిన శ్రీదేవి, రాగిమానుపెంట చెందిన ఏకాంబరం, గోవర్ధనగిరి చెందిన బాబులను ఇన్చార్జి తహశీల్దార్ ముందర హాజరపరచక వారికి బైండోవర్ చేసి కేసులు నమోదు చేశారు. అక్రమమద్యం విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం గౌడ్ కానిస్టేబుల్ రేఖ పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి- కార్వేటినగరం: గ్రామల్లో మౌలిక వసతులు కల్పించి అభివద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం మండల పరిధిలోని గాజులకండ్రిగలో రూ.14 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. అలాగే డ్రైనేజీలు ఏర్పాటులో కూడా కార్వేటినగరం మండలం మొదటిస్థానంలో ఉందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళ్ళత్తూరు నారాయణస్వామి చొరవతో అభివద్ధి పనులు పరుగులు తీస్తుందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ కేశవులు, చాముండేశ్వరి పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి- వెదురుకుప్పం : గోవిందమాల ధరించి మండలంలోని పచ్చికాపల్లం చేరుకున్న నడకదారిన తిరుమలకు వెళ్లే భక్తులకు శనివారం ఎంపీపీ బండి నాగరాణి అన్నదానం చేపట్టారు. ఎంపీపీ బండి నాగరాణి దంపతులు మొదటి శనివారం నుంచి ఐదవ శనివారం వరకు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్పిటిసి సభ్యులు బండి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. మాంబేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు బండి రోషిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుణశేఖర్ యాదవ్, హేమ సుందర్ రెడ్డి ఉన్నారు.

కార్వేటినగరం: ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ కార్వేటినగరం పట్టణానికి చెందిన వెట్నరీ అసిస్టెంట్ శశిధర్రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం చేపట్టారు. దాత కుటుంబ సభ్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయుల బృందం

ప్రజాశక్తి- యాదమరి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు యాదమరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజారావు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలబాలికలకు మండల స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. యాదమరి మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-17 అండర్-14 విభాగాలలో వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, కబడ్డీ, ఖోఖో గేమ్స్లో పోటీలు జరిగాయి. అండర్-17 వాలీబాల్ బాలుర విన్నర్ గా యాదమరి పాఠశాల, రన్నర్గా 14 కండ్రిగ ఉన్నత పాఠశాల నిలిచాయి. అండర్- 17 బాలికల విభాగంలో 14 కండ్రిగ ఉన్నత పాఠశాల విన్నర్గా, యాదమరి ఉన్నత పాఠశాల రన్నర్ గా నిలిచాయి. ఖోఖో నందు కొటాలం ఉన్నత పాఠశాల విన్నర్గా, యాదమరి ఉన్నత పాఠశాల రన్నర్గా నిలిచాయి. కబడ్డీ అండర్- 17 నందు బాలికల విభాగంలో కే గొల్లపల్లి ఉన్నత పాఠశాల విన్నర్ గాను, యాదమరి రన్నర్ గాను నిలిచాయి. అండర్-17 అండర్ 14 బాల బాలికల త్రోబాల్ నందు యాదమరి విన్నర్ గాను, గుడ్ షెఫర్డ్ మరియు 14 కండ్రిగ పాఠశాలలు రన్నర్ గా నిలిచాయి. ఈ పోటీలలో వివిధ క్రీడాంశాలలో దాదాపు 120మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరు పూతలపట్టు నియోజకవర్గ స్థాయిలో పాల్గొననున్నారు. పోటీలను స్థానిక యాదమరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిరాజా ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిడిలు రవి, దాము, హరికష్ణ, సిరాజ్ అహ్మద్, మాధవి, చిట్టిబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్లో సీఐ తనిఖీలు

పోలీస్ స్టేషన్లోని రికార్డులను పరిశీలిస్తున్న సిఐ ఈశ్వర్రెడ్డి

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి పోలీస్స్టేషన్ను ఇటీవల కుప్పం రూరల్ సీఐగా బాధ్యతలు తీసుకున్న ఈశ్వర్రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవల్సిన బాధ్యత తమపై ఉందని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మండల స్థితిగతులను ఎస్ఐ లక్ష్మీకాంత్ను అడిగి తెలుసుకున్నారు. ఏఎస్ఐ, మండల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా పరిశీలనపై సమీక్ష

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: బిఎల్ఓలు ఓటరు లిస్టను క్రమపద్ధతిగా పరిశీలించాలని ఇన్ఛార్జి తహశీల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి తహశీల్దార్ మాట్లాడుతూ గతంలో పరిశీలించిన ఓటర్ లిస్టులో కొన్ని తిరస్కరించబడినవని వాటిని పరిశీలించి నివేదికలను తయారు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సమయం కంటే ముందుగా విధులు చేపట్టాలని, అలాగే విధులు చేపట్టిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి-యాదమరి:

మాతా శిశు మరణాలను పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపట్టాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ కోరారు. శనివారం యాదమరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ మాట్లాడుతూ మాతా శిశు మరణాలను పూర్తిగా నిర్మూలించేందుకే ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు సకాలంలో టీకాలు వేయించుకోరన్న ఆలోచనతోనే గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వెళ్లి వారికి టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గుర్తించి అర్హులైన గర్భవతులకు చిన్నారులకు వందశాతం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి సౌందర్య, ఏఎన్ఎం అపర్ణ శిల్ప పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE OF KUPPAM
I.A. No. 491 OF 2022
O. S. No. 102 OF 2009

Between: K. Palani Swamy and others ....Petitioner/ Plaintiffs
And
K. Raju DIED ..... Respondents /Defendants

NOTICE TO RESPONDENTS 35 TO 39

R-35 Yarab baba, R-36 Ms. Yasmeen, R-37 Ms. Mubarak, R-38 Ms. Zuhedha, R- 39 Ms. Reshma

The proposed defendanrs 35 to 39 are sone and daughters of late Rahmat Basha, residing in Dalavai Kothapalli Road by the side of M.F.C. Junior College, Kuppam Mandal.

Take notice that the above plaintiff filed PETITION to implead all of you as parties to the suit as legal heirs of your father late Rahamath Basha, if you have any objection or claim you are hereby directed to file the same before the court. The petition is posted to 09/10/2023 at about 10-30 a.m. for your appearance. You are hereby called upon to appear either personally or through your advocate without fail, failing which the matter will be decided ex-parte.

-By order of the court-
ADVOCATE FOR THE PLAINTIFF sd/-
K. UDAYA KUMAR,
ADVOCATE, KUPPAM - 517 425, A.P.
PH : 9440449496

IN THE COURT OF THE HON'BLE X ADDL., DISTRICT JUDGE, TIRUPATI
Execution Petition No. 49 /2023
Arbitration Case. No. 35 / 2022

Between:
M/s. Shriram Finance Ltd., Tirupati rep., by its Power of Attorney Holder Ch. Murali ..... Decree Holder
And:
1. R.D.A.Bharath Kumar
2. S. Srinivasulu ..... Judgment debtors

NOTICE TO J.Dr No.1 U/o XXI, R 54 C.P.C

To
1. R.D.A. Bharath Kumar, S/o R.D.Anandan, D. No. 11-4-44, Sri Rama Koil Street, Chintalapatteda Village & Post, Nagiri Mandal, Chittoor District.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted to your appearance before the above said Hon'ble Court on **12-10-2023 at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte in your absence.

Hearing Date: 12-10-2023
Time: 10:30AM.

(By Order of the Court)
V. Upendra Reddy, M.A., B.L.,
Advocate for Petitioner/D. Hr

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి
I.A. No: 148/2023 in O.S. No: 55/2012

Between:
1. అంగడికుర్తి వెంకటరమణ
2. అంగడికుర్తి సోమశేఖర -పిటీషనర్స్ -వాదులు

మరియు

అంగడికుర్తి గంగులప్ప మరియు ఇతరులు -రెస్పాండెంట్స్ -ప్రతివాదులు

To,

R33 - కంచర్ల కళావతి W/o. రామక్రిష్ణ సంజీవుపల్లి H/o తలమర్ల వాండ్ల పల్లి నల్లచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

R34 - కంచర్ల శివప్రకాష్ S/o. రామక్రిష్ణ సంజీవుపల్లి H/o తలమర్ల వాండ్ల పల్లి, నల్లచెరువు మండలం, శ్రీసత్యసాయి జిల్లా

R35 - కంచర్ల రాజేశ్వరి D/o. రామక్రిష్ణ W/o నరేష్, గంగమ్మగారి పల్లి, పెనుమూరు (మండలం) చిత్తూరు (జిల్లా)

రెస్పాండెంట్స్ 33, 34 మరియు 35 లకు నోటీసులు

పై అర్జీలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తమై 5-10-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు 5-10-2023వ తేదీన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

స్థలం: కదిరి
వాయిదా తేది: 5-10-2023

ఇట్లు :
ఎ. చంద్రశేఖర్ రెడ్డి, B.A., BL.
పిటిషనర్స్ తరపు వకీలు, కదిరి.